AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.**33**/ఎస్.పి/తెలంగాణ తేది: **04-11-2020**

ఆత్మీయులయిన జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర సమన్వయకర్తలకు, సాయిరాం!

## సంస్థ ఆర్థిక క్రమశిక్షణ - వ్యావహారిక కార్యక్రమములపై స్వామివారి ఆదేశములు:

ప్రేమ స్వరూపులయిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య బోధల ఆధారంగా ఆర్థిక మరియు వ్యావహారిక కార్యక్రమములలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు పాటించవలసిన నియమ నిబంధనలపై అఖిల భారత అధ్యక్షుల వారు ఇచ్చిన వివరణాత్మకమైన ఆదేశములు ఈ సర్క్యులర్ ద్వారా జత చేయనైనది.

ఈ విషయములన్ని చాలా చాలా ముఖ్యమైన విషయములు, అందునా తప్పక పాటించమని స్వామి వారు స్వయంగా ఆదేశించిన విషయములు, కావున జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర సమన్వయకర్తలు శ్రద్ధగా సర్క్యులర్ చదివి, అవగాహన చేసుకొని తాము తూ.చ. తప్పకుండా పాటించడమే కాక, జిల్లా కో-ఆర్డినేటర్లకు, సమితి / భజన మండలి కన్వీనర్లకు ఈ వివరములు చేరవేసి సంస్థలోని అందరు బాధ్యులు ఆర్థిక మరియు వ్యావహారిక కార్యక్రమములలో శ్రీవారి దివ్య ఆదేశాలను తప్పక పాటించేలా చూడవలసినదిగా మనవి.

ఆర్థిక మరియు వ్యావహారిక కార్యక్రమములపై స్వామివారి ఆదేశములు జత చేయనైనది.

దీని ప్రతి: కన్వీనర్, శ్రీ సత్యసాయి ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్-తెలంగాణకు పంపడమైనది.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్

## ఓం శ్రీ సాయిరాం

# శ్రీ సత్యసాయి సేవాసంస్థలు, భారతదేశం

**భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి బోధల ఆధారంగా ఆర్థిక మరియు వ్యవహారిక కార్యక్రమాలలో శ్రీ సత్యసాయి సేవాసంస్థలు మరియు రాష్ట్ర శ్రీ సత్యసాయి ట్రస్ట్ వారు పాటించవలసిన నియమములు:**

**ఉపోద్ఘాతము:**

"మానవుడు భగవంతుని చేరు మార్గంలో అడ్డంకులు తొలగించి, మానవత్వము నుండి మాధవత్వము చేరుకొనుటయే ఈ సంస్థయొక్క ప్రధాన ఉద్దేశ్యమని నీవు విశ్వసించాలి. ఉన్నది అంతా దైవత్వమే. మానవత్వము నుండి మాధవత్వమునకు ఎదిగేలా ఈ సంస్థ దోహదపడాలి."

(21-11-1970 తేదీన ప్రశాంతి నిలయంలో అఖిల భారత సమ్మేళనంలో భగవాన్ దివ్య సందేశం నుండి)

భగవాన్ ఉపదేశించిన ఈ మాటలు చాలా విస్పష్టంగా, ఎటువంటి సందేహము లేకుండా సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమును తెలియపరచినవి. సర్వోత్కృష్టుడైన భగవాన్ మనలను ఉద్ధరించుటకు శ్రీ సత్యసాయి సేవా సంస్థలు అనే వేదిక ద్వారా ఆధ్యాత్మిక మార్గంలో నడిపించడమేకాక, అనంత కరుణతో అడుగడుగుకు చేయిపట్టి నడిపిస్తున్నారు. నిధులు సేకరించుటలో సంస్థ అనుసరించవలసిన మార్గనిర్దేశములు, నియమముల గురించి స్వామివారి బోధలలో ప్రధానమైన మౌళిక విషయములు తెలుసుకుందాం.

14-05-1971 తేదీన స్వామి తన దివ్యోపన్యాసంలో సంస్థకు స్పష్టంగా అందించిన సూచనలు ఈ దిగువన ఉదహరించబడినవి:

శ్రీ సత్యసాయి సంస్థలు, వాటి అనుబంధ యూనిట్లు (సమితులు). ఇతరుల వద్ద నుండి అనగా సంస్థ సభ్యులు కానివారి వద్ద నుండి ధనము గాని, ఇతర వస్తువులు కాని సేకరించరాదు. నీటికి నిప్పు ఏవిధంగా విరుద్ధమో, నిధుల సేకరణ ఈ సంస్థలో అంతే తీవ్రంగా వ్యతిరేకించబడినది. మీరు ఈ విషయంలో ఏమరపాటు చూపిన ఆధ్యాత్మిక ప్రగతి నశించును. సంస్థ సభ్యులు మాత్రమే, అదికూడా స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొనవలెను. సంస్థ మరియు సంబంధిత యూనిట్ల సభ్యులు మాత్రమే చందాదారులు. సంస్థ సభ్యులు కానివారి వద్దనుండి ఎట్టి నిధులు సేకరించరాదు.

14-05-1971 తేదీన శ్రీవారి దివ్యోపన్యాసం నుండి

1. పైన చెప్పబడిన స్వామి దివ్యోపన్యాసము ద్వారా సుస్పష్టంగా తెలియునది ఏమనగా దేశ వ్యాప్తంగా ఉన్న శ్రీ సత్యసాయి సేవా సంస్థల నిర్వహణకు స్పష్టమైన మార్గనిర్దేశకములు సూచించడమే కాకుండా, నిధులు కాని ఇతర వస్తువుల సేకరణ గాని స్వామి చాలా స్పష్టంగా నిషేధించారు. దీనికి వ్యతిరేకంగా వెళ్ళినచో తద్వారా వచ్చు పరిణామంగా ఆధ్యాత్మిక ప్రగతి కుంటుపడుతుందని హెచ్చరించారు. ఆధ్యాత్మిక ప్రగతియే మన సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశం.

2. సంస్థయొక్క నియమావళి పుస్తకంలో నిధుల సేకరణ విషయం విశదీకరించి ఇవ్వబడినవి. సంస్థ, ట్రస్ట్ యొక్క పాత్ర కూడా వివరించబడినది.

నీకున్నటువంటి ఉన్నత వ్యక్తిత్వము ద్వారా నీ వైశిష్ట్యాన్ని నిలుపుకో. స్వామిచేయి ఇచ్చేదే కానీ, పుచ్చుకునేది కాదు. ఇట్టి భగవంతుడు మీకు అండగా ఉన్నాడని గుర్తుంచుకొనుడు. అందరికి ప్రేమను బహుమతిగా ఇస్తాను. మనిషికి, మనిషికి మధ్య వ్యత్యాసం చూపను. అందుచే నన్ను సమానంగా ప్రేమిస్తారు. ధనమే బేధాభిప్రాయాలకు, కక్షలకు మూలకారణం. దానికి ప్రాధాన్యత ఇవ్వవద్దు. ప్రేమ, వినయము, సేవ, ఇవియే నీ నిజమైన నిధులు.

- శ్రీవారి దివ్య ఉపన్యాసం

తేది. 21-11-1968, ప్రశాంతి నిలయం

<u>ముఖ్య సూత్రాలు (కోర్ ప్రిన్సిపల్స్):</u>

1. సంస్థ యొక్క ప్రధాన అంశములు, ముఖ్య సూత్రములు నిత్యం జ్ఞప్తియందు ఉంచుకొన వలెను. ఇవన్నియు <u>ది ఎసెన్స్</u> అనే పుస్తకంలో పొందపరచ బడినవి. వీటిలో 2,3,5 సూత్రములు ఈ విషయమునకు సంబంధిందించినవి. అనుకూలత కొరకు మరల ఈ దిగువన ఇవ్వబడినవి.

2. నిధుల సేకరణ ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని నిషేదం. సంస్థ, వాటి యూనిట్లు (సమితులు) కార్యక్రమాలకు అవసరమైన ధనమును సంస్థ సభ్యుల వద్ద నుండే స్వచ్ఛందంగా సేకరించవలెను. ఎట్టి పరిస్థులలో కూడా ఇతరుల నుండి నిధులు ఆశించకూడదు, అడుగకూడదు.

స్వామి అవతరించి 64వ సంవత్సరములు అయినప్పటికి, ఇన్ని సంవత్సరములలో ఎప్పుడూకూడా చేయి చాచటం ఎరుగను. నేను ఎవ్వరినీ ఏదీ అడగలేదు. అడగనుకూడా. అటువంటి సందర్భం రాదు కూడా. కానీ ఇన్ని కార్యక్రమములు ఎలాగున జరుగుచున్నవి? భారతదేశంలో మంచి పనికి ప్రతిబంధకము లేదు. ఆటంకము లేదు. హృదయపూర్వకంగా మంచిపని చేస్తే ధనం ధారాపాతంగా వస్తుంది. సంకుచిత స్వభావులు, నిరాశావాదులు ఏపని తలపెట్టినా సఫలీకృతులు కారు. మీరు విశాల హృదయంతో పని తలపెట్టండి.

- శ్రీవారి దివ్య ఉపన్యాసం

నవంబరు 23, 1990

3. శ్రీ సత్యసాయి సేవా సంస్థలు మతపరమైన, ఆధ్యాత్మికపరమైన లేదా ఏ ఇతర సంస్థలతో కానీ కలిసి పాలు పంచుకోవటం కానీ, కార్యక్రమాలు చేయడం కానీ కూడదు.

5. మన సంస్థ:

- ప్రభుత్వ సంస్థలతో, ఏ స్థాయిలో కూడా సంబంధం పెట్టుకోకూడదు.

● కార్యక్రమముల నిర్వహణలో ప్రభుత్వ సంస్థల యొక్క మరియు కార్పోరేట్ సంస్థలు, మరే ఇతర సంస్థల యొక్క సహాయ సహకారములు ఏవిషయంలో కూడా ఆశించకూడదు.

<u>ఈ అంశము/నోట్ మీకు చేరవేయడంలో ఉద్దేశం:-</u>
సంస్థ యొక్క కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన అంశములు పూర్తిగా మనందరం అర్థం చేసుకున్నవారమే అయినప్పటికీ, కొని సందర్భాలలో మనం భావోద్రేకములకు లోనై విధి నిర్వహణలో తప్పులు చేస్తుంటాం. కార్యనిర్వాహకులుగా ఉన్న మనం. అలా జరుగకుండా ఈ విషయములు తూ.చ తప్పకుండా గుర్తుంచుకోవాలి.

<u>మన విజయానికి ప్రామాణిక దర్పణం (వెదర్‌గ్లాస్):-</u>
సంస్థ యొక్క కార్యనిర్వాహకులు నిశితంగా తెలుసుకోవలసినది-ధనం ముఖ్యం కాదని, మన తోటి సోదర సోదరీమణులు కార్యక్రమాలు జరిపించుటలో ప్రధానమైనవారని వాస్తవికంగా తెలుసుకోవాలి. మనం ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేసాము, ఎంత ధనం వెచ్చించాము, ఎంతమంది లబ్దిపొందారు, ఎంతమందికి సహాయపడ్డాము అన్నది కాదు ముఖ్యం. భగవంతుడు బోధించిన దైవ సూత్రముల ప్రకారం స్వామి స్థాపించిన సంస్థలో చేరి, మనం చేస్తున్న కార్యక్రమాలద్వారా మనం ఎంతవరకు మంచివైపుకు మరలినాము, ఎంతమంది ఆధ్యాత్మిక తత్వం తెలుసుకుని స్వాభావికంగా ఆధ్యాత్మిక పరిణితి చెందారు అనునది ముఖ్యం. ఈ విషయంలో మనం సఫలీకృతులు కానిచో భగవంతుడు స్థాపించిన సంస్థలో మనం చేరి ప్రయోజనం లేదు. మనయొక్క ఉత్తమ నడవడికతో మనం నిర్వహించిన విభిన్న కార్యక్రమాల ద్వారా మనమే ఉదాహరణగా జనాన్ని ఉత్తేజపరచే విధముగా ఉండాలి. కార్యనిర్వాహక కార్యకర్తలుగా ఇది మన ప్రధాన కర్తవ్యము. కావున మనం ఆదర్శవంతమైన జీవితం ద్వారా, సత్శీలము ద్వారా ఇతరులు సంస్థ కార్యక్రమాలలో పాల్గొనేలా స్ఫూర్తిని అందించమే సంస్థ బాధ్యులుగా మన ప్రధాన కర్తవ్యం.

మీరు పంపించిన నివేదికలలో ధన సేకరణ కొరకు మీ సలహా, ప్రతిపాదన మంచిది కాదు, ఈ సంస్థ నియమములకు విరుద్ధము. ఇది నాకు సంతృప్తిగా లేదు. ధనం ప్రాధమికంగా రజోగుణం సూచిస్తుంది. ప్రమాదకరమైనది. హాని కలిగిస్తుంది. తేనెటీగలు సామూహికంగా తేనెను ప్రోగుచేసి భవిష్యత్తు కొరకు దాచుకున్నను చివరకు పొగవలన చెల్లాచెదురయినట్టు, మీరు అమిత వాంఛలతో పోగుచేసిన ధనం ఏదోవిధంగా వదిలివేయవలసిందే. డబ్బు ప్రోగుచేసి దాచిపెట్టుట నేను అంగీకరించను. ధనం సేకరించుట, చందాలు వసూలు చేయుట నాకిష్టంలేదు.

- శ్రీవారి దివ్య సందేశం

నవంబరు 21, 1970

---

ధనం పోగుచేసి దాచడం వలన మనస్పర్థలు పెరుగుతాయి. ప్రేమ సన్నగిల్లుతుంది. ప్రపంచంలోని కలతలకు, అల్లకల్లోలములకు ధనం ప్రధానమైనది. ధర్మంగా కార్యక్రమాలు రూపొందించుకోండి. మీ హృదయములను ప్రేమతో నింపుకోండి. అప్పుడు నా అనుగ్రహ వర్షాన్ని కురిపిస్తాను. ఎళ్ళవేళలా మీతోనే ఉంటాను.

- శ్రీవారి దివ్య సందేశం

నవంబరు 21, 1970

ఈ నోట్ ప్రధాన ఉద్దేశమేమనగా ధనం సేకరించుటలో సంస్థ, రాష్ట్ర శ్రీ సత్యసాయి ట్రస్ట్ స్వామి అందించిన సూచనలు అత్యంత క్రమశిక్షణతో తప్పక పాటించవలెను. అంతేకాక సాయి సంస్థ యితర ప్రభుత్వ సంస్థలతో కలవకూడదని తెలియజేయడమైనది.

<u>ప్రధానంగా అనుసరించవలసిన ఉత్తర్వులు:-</u>
భగవాన్ చెప్పిన అంశములు ఎళ్ళవేళల జ్ఞప్తియందు ఉంచుకోవలెను.

ఈ సంస్థ నిరంతర ఆధ్యాత్మిక సాధనకు సరియైన ప్రాంగణం అని 22-12-1971 తేదీన స్వామి తన దివ్యోపన్యాసములో తెలియజేసిరి. మనం వాస్తవంగా సాధన కొరకు మాత్రమే ఈ సంస్థలో ఉన్నామనీ, వేరే కాదని మనం గుర్తుంచుకోవలెను. అదేవిధంగా మనం చేస్తున్న సేవలు ఆధ్యాత్మిక పురోగతికై మాత్రమే కానీ, ఇతర సామాజిక సంస్థలవలే సామాజిక కార్యక్రమాలుగా భావించరాదు. ఈ సేవలు మనలో పరివర్తన కొరకు చేస్తున్న సాధన. అంతేకాని పెద్దపెద్ద ప్రోజెక్టులు చేయుట ప్రధానం కాదు. దీనికి విరుద్ధంగా మనం ఎప్పడైనా పెద్ద ప్రోజెక్టు నిర్మాణం తలపెట్టిన, అది ధన సేకరణకు దారి తీస్తుంది. ఫలితంగా ధన సేకరణ ప్రధానమై, ఆధ్యాత్మిక చింతన మరుగు పడుతుందని స్వామి స్వయంగా హెచ్చరించారు.

1968 నవంబరు 21న స్వామి తమ దివ్య ఉపన్యాసంలో చందాలు వసూళ్ళు చేయుట, పుచ్చుకొనుట వలన భారతదేశంలో మతం స్థాయి దిగజారిపోయిందని, వాస్తవంగా సంస్థకు దానం చేయవలసినది నిర్మలమైన మనస్సని, దానిని సంస్థకు అర్పితం చేసిన రాణిస్తుందని తెలియపర్చారు.
కావున పైన ఉదహరించిన ప్రకారం భగవాన్ సూచనలు తూ.చ తప్పక పాటించాలి. చందాలు వసూళ్ళకు

"నిస్వార్థ సేవయే సరియైన ఆధ్యాత్మిక క్రమశిక్షణ" కానీ నీ సేవల వలన ప్రపంచం మారిపోతుదని, సంస్కరించ బడునని నమ్మవద్దు. నీయొక్క నిస్వార్థ సేవలు నిన్ను సంస్కరించుటకు, నీలో పరివర్తన గావించుటకు ఉపయోగపడును. అందువలన ఫలితం ఆశించకుండా సేవచేయి. అదే ఆధ్యాత్మిక సాధన. అప్పడే నీవు వినమృడవై ఆనందంగా ఉంటావు.

- దివ్య సందేశం నుండి, 23-03-1967

మందిరములు నిర్మించుటకు, ఇతర పెద్ద కార్యక్రమములు నిర్వహించుటకు కొరకు ధన సేకరణ హేయమైన చర్య. ధనముతో మనకు సంబంధం లేదు. గుణముతోనే సంబంధం. మన సంస్థ ధనానికి దూరంగా ఉండాలని నేను ఎప్పడూ హెచ్చరిస్తూ ఉంటాను. బదులుగా మనం మంచి విలువలకు, మంచి నడవడికకు ప్రాధాన్యత ఇవ్వాలి. దురదృష్టవశాత్తు మనలో కొంతమంది ఈ పై హెచ్చరికను పక్కనబెట్టి ధనం సేకరిస్తున్నారు. ఇది చాలా పెద్ద దోషం. ఎవరైనా ఇటువంటి ధనసేకరణ చేసినచో సంస్థతో వారికి సంబంధం లేదు. సంస్థ సభ్యులు కొంతమంది కలిసి మంచి సేవా కార్యక్రమమునకు సిద్ధమగుటలో తప్పలేదు. అది ఆనందమే. కానీ గడప గడప ధన సేకరణకు వెళ్ళుట కూడదు.

- దివ్య సందేశం - 21-11-1988

ప్రాధాన్యత ఇవ్వకూడదని భగవాన్ చాలా సందర్భాలలో హెచ్చరించారు. తనకు పెద్దపెద్ద కార్యక్రమములు ముఖ్యం కాదని, ఆధ్యాత్మిక పరివర్తన ముఖ్యమని చెప్పారు. ఆసుపత్రికి వెళ్ళి ఒంటరిగా ఉన్న రోగిని మంచిమాటలతో పరామర్శించి, ఉత్సాహపరచి ఉపశమనం కలిగించిన మనలో ఉన్న ఆత్మారాముడు సంతృప్తి చెందుతాడు. ఈ సేవ లక్షలు ఖర్చుచేసి, ఇతరుల వద్దనుండి సేకరించి నిర్వహించిన పెద్ద కార్యక్రమం (ప్రాజెక్ట్) కంటే అధిక ఆధ్యాత్మిక ఫలితాన్ని అందిస్తుంది.

కావున భగవాన్ సందేశమునకనుసరించి పేర్కొన్న ఈ దిగువ అంశములను తప్పక పాటించవలెను.

- మనం ప్రణాళిక బద్ధంగా ఏ సేవ రూపొందించినా సాధనా దృక్పదంతో అమలు చేయవలెను. హృదయ పూర్వకంగా చేసిన సేవను భగవంతుడు స్వీకరించి అనుగ్రహిస్తాడు. సాధనకు ధనంతో సంబంధం లేదు.

- సంస్థ కానీ అనుబంధ యూనిట్లు కానీ వారి శక్తికి మించి ప్రణాళికలు రూపొందించ కూడదు. సభ్యుల నుండి స్వచ్ఛందంగా సేకరించగలిగిన ధనముకు సరిపడ కార్యక్రమాలు రూపొందించుకొనవలెను. ధనం అవసరం లేని లేక తక్కువ ఖర్చుతో చేయగలిగిన కార్యక్రమాలు చేపట్టవలెను. సేవ అనేది అత్యంత దయను, ప్రేమను ప్రదర్శించేదిగా ఉండాలి కానీ ఆడంబరాన్ని కాదు.

- ముఖ్యంగా మన దృష్టి నిస్వార్ధ సేవలపై ఉండాలి. అంతేగాని ఎక్కువ ధనం వెచ్చించి పెద్ద ప్రోజెక్టులను నిర్వహించకూడదు. ఆధ్యాత్మిక సాధన పెద్ద పెద్ద ప్రోజెక్టుల నిర్వహణపై ఆధారపడలేదు. సాధారణ జీవనం, ఉన్నత భావాలు (Simple living and High thinking) సంస్థ సభ్యులు ఆదర్శంగా తీసుకొనవలెను. ఎట్టి పరిస్థితులలోను ఆడంబరాలకు అవకాశం ఇవ్వరాదు.

రామ, కృష్ణ నామముతో నడుస్తున్న సంస్థలో ప్రభువులు కనపబడరు కానీ మన సంస్థలో మన ప్రభువు యిచటనే మనకు సహాయపడుతూ, దిశా నిర్దేశాలు యిస్తూ ఇచటనే ఉన్నారు. నీ ఇష్టాను సారంగా ప్రవర్తించుటకు వీలులేదు. నీవు అతి జాగ్రత్తగా మెలగవలెను. ఏదైనా సహాయం కావాలన్నా నన్ను నేరుగా అడుగవచ్చు.

(ఎస్.ఎస్.ఎస్. వాల్యూం 11-21)

14-05-1971

నా ఆదేశములకు కట్టుబడి మెలగవలెను. నేను కోరేది, మీరంతా సేవ-ప్రేమ-ఆధ్యాత్మిక పధంలో పయనించవలెనని మాత్రమే. గేటు వద్ద పాదరక్షలకు కాపలాగా ఉంటున్నానని, దాహార్తి తీర్చుటకొరకు మంచినీరు తీసుకెళ్తున్నానని నీవు సిగ్గు పడవద్దు. నీవు ఇతరుల అవసరములు కొరకు ఉపయోగ పడుతున్నందుకు అది నీ అదృష్టంగా భావించవలెను. అది నాకు నీవు అందించిన సేవగా భావించు. ఎవరికి సేవ చేసినా అది నాకు సేవ చేసినట్లే. నేను అంతటా ఉన్నాను.

ఎస్.ఎస్.ఎస్. 10.6, మార్చి 4, 1970

- ఇతరుల నుండి ధనం కాని వస్తువులు కాని ఏ రూపంలోనూ సేకరించుటకు సంస్థ కానీ యూనిట్లు (సమితులు) కానీ ఉపక్రమించరాదు. సభ్యులు కూడా నిర్బంధంగా ధనం ఇవ్వాలనే వాతావరణం కల్పించకూడదు. ఏదైనా సరే స్వచ్ఛందంగా ఉండాలి. అదికూడా సంస్థ సభ్యులవరకు పరిమితమై ఉండాలి.

- మన సంస్థ ఆర్థికపరమైన సంస్థ కాదు, కావున కోశాధికారి అనే బాధ్యతలు గల పదవులు ఉండరాదు.
- ఏదైనా కార్యక్రమములు రూపొందించ దలచిన అవసరం గుర్తించి చేయవలెను. అంతేగాని ధనం ఉందని మాత్రం చేయరాదు. మన తలంపు, ప్రతిపాదన పవిత్రమైనదైనచో ధనం అడ్డంకి కాదు. స్వామి తప్పక వనరులు చేకూర్చెదరు. అనిశ్చిత అనిపించినప్పటికీ మనం స్వామిపై విశ్వాసం ధృడంగా ఉంచాలి. ఏ సభ్యుడు కాని, కార్యకర్త కాని తమ పలుకుబడితో ధనం సేకరించుటకు పూనుకొనరాదు. సభ్యుడు తన స్వంత హోదాలో కాని, రాష్ట్ర ట్రస్ట్ సభ్యుల హోదాలో కాని కంపెనీవారి సి.ఎస్.ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ద్వారా ఎటువంటి ప్రోజెక్ట్‌కు నిధుల సేకరణ ఎట్టి పరిస్థితులలో చేయరాదు.
- సంస్థకు గానీ అనుబంధ యూనిట్లకు గానీ కార్యక్రమములకు స్వచ్ఛంద విరాళములు మాత్రమే స్వీకరించవలెను. నిధులు అందించు దాత ఎట్టి షరతులు పెట్టనివారై ఉండవలెను. షరతులతో కూడిన వనరులను స్వీకరించరాదు.
- స్వామివారు నిర్దేశించిన ఆదేశముల పాటిస్తూ నిత్యం అవసరమగు ఖర్చులు సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా చెల్లించిన చందాలు, విరాళముల నుండి మాత్రమే భరించవలెను.
- సంస్థ కార్యక్రమాల కొరకు యూనిట్లు (సమితులు, జిల్లా కేంద్రములు) ప్రత్యేకంగా బ్యాంక్ ఎకౌంట్ తెరవరాదు. నిర్వహించరాదు.

శక్తికి మించి ప్రణాళికలు రూపొందించకూడదు. ధన సేకరణ కొరకు ప్రతి వ్యక్తి వద్దకు పోకూడదు. దీని వలన సంస్థకు, నీకు చెడ్డపేరు వస్తుంది. అటువంటి తప్పులు చేయరాదు.

-శ్రీవారి దివ్య బోధ

ఆలిండియా కాన్ఫరెన్స్-మద్రాస్

21-4-1967

పెద్ద ఎత్తున ప్రపంచం అంతటికీ సేవ చేయమని నేను చెప్పడంలేదు. భగవంతుని నీ హృదయంలో నింపుకుని, నీ శక్తికి లోబడి సేవలు అందించిన చాలు.

-శ్రీవారి దివ్య బోధ

ఏప్రిల్ 14, 2001

దయ సానుభూతి అనేవి హృదయాంతరాళం నుండి రావాలి. పైపై మెరుగులు పనికిరావు. అవి అహంకార సూచనలు. సత్యసాయి సంస్థలలో అహంకారానికి, ఆడంబరానికి తావులేదు. దీన స్థితిలో బాదపడుతున్న వారిని గమనించి సేవలందించవలెను.

- శ్రీవారి దివ్యవాణి

జూలై 14, 1984

- సభ్యుల నుండి గాని, దాతల నుండి కానీ చందాలు విరాళముల కొరకు యూనిట్లు హుండీ పెట్టి ఎట్టి పరిస్థితులలో ఉంచరాదు. శ్రీ సత్యసాయి సేవా కార్యక్రమము నిర్వహిస్తున్న సమయంలో హుండీ పెట్టడం నిషేదం. ఇది సంస్థ నియమ నిబంధనలకు విరుద్ధం.

## నిశితంగా సంస్థ మరియు యూనిట్లు (సమితులు) గమనించవలసినవి:

**సంస్థ లేదా సమితి/యూనిట్లు లేదా సంస్థ సభ్యులు లేదా రాష్ట్ర ట్రస్ట్ మరొకరి ఆలోచనలు, వేరొకరి సేవా కార్యక్రమాలు సంస్థ ద్వారా అమలు పరచరాదు. స్వతంత్రముగా, సంస్థ నియమముల ప్రకారం సేవా కార్యక్రమములు రూపొందించుకోవడం చాలా ముఖ్యమని, దీనిలో ఎటువంటి రాజీ పడకూడదని గుర్తుంచుకోవాలి.**

**ఇతర సంస్థలతో గాని, ప్రభుత్వ సంస్థలతో కలిసి గాని భాగస్వామిగా కార్యక్రమముల నిర్వహణ గురించి:**

ప్రభుత్వ సంస్థలతో, ఇతర ఆధ్యాత్మిక/సామాజిక సంస్థలతో పొత్తుపెట్టుకొనకూడదు. ఈ సందర్భంగా సంస్థ మరియు యూనిట్లు తప్పక పాటించవలసినవి.

ప్రభుత్వంతో సంబంధం:

1. కార్యక్రమాల నిర్వహణలో ప్రభుత్వం యొక్క మద్దతును ఆశించకూడదు. కానీ సంస్థ చేపట్టు సేవలలో ప్రభుత్వం అనుమతి తప్పనిసరైనపుడు అనుమతి తప్పక తీసుకొనవలెను. ఉదాహరణకు విపత్తు నిర్వహణ సమయంలో (Disaster Management) ఆపదలో చిక్కుకున్న వారిని రక్షణ కలిగించే విషయంలో ప్రభుత్వం యొక్క అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.

2. సంస్థ గానీ, రాష్ట్ర ట్రస్ట్ గానీ ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రభుత్వంవారు చేపట్టే ప్రాజెక్టులను అమలుపరుచు ఏజెంట్‌గా ఉండకూడదు. సేవా కార్యక్రమాలను సంస్థ స్వతంత్రంగా రూపొందించి, స్వయంగా నిర్వహించవలెను. గ్రామజనాభా, అక్కడ అవసరాలు, గణాంక వివరములు మాత్రం తీసుకొనవచ్చును.

3. కార్యక్రమాలు నిర్వహించే సమయంలో సంస్థ చిహ్నంతో కూడిన బ్యానరు (ఎంబ్లెం సహా) ఆ స్థలం వద్ద ఉంచవలెను. యితర సంస్థల బ్యానరు, చిహ్నం ఉంచరాదు. స్వామి పేరుతో

మన సంస్థ చేపట్టు కార్యక్రమాలలో దేశంలో గల యితర సంస్థల కార్యక్రమాలతో సంబంధం లేకుండా ఉండుట మంచిది. మన సంస్థలో ఉన్న పవిత్ర నియమ నిబంధనలు యితర సంస్థలలో లేవు. వారు చేపట్టు కార్యక్రమాల వాతావరణం, మనం నిర్వహించు కార్యక్రమాల వాతావరణం భిన్నంగా ఉంటుంది. మనకు ఇతర సంస్థలతో కలవడం అనుకూలంగా ఉండదు.

- సనాతన సారథి

జనవరి 1978.

ముఖ్యంగా సత్యసాయి సంస్థలలో గుర్తుంచుకోవలసిన రెండు ప్రధాన అంశాలు:

1. ధనముతో సంబంధం వద్దు.

2. ప్రభుత్వంతో నేరుగా సంబంధం వద్దు.

ప్రభుత్వంవారు ఎన్నో మంచి కార్యక్రమములు చేస్తున్నారు. వారి పని వారు చేస్తుంటారు. మీ శక్తికొలది చేయగలిగిన చిన్న సేవా కార్యక్రమములనే ప్రేమతో నిర్వహించండి.

- దివ్య సందేశం

21-11-1988

ఉన్న సంస్థ యొక్క పవిత్రతను, హోదాను ఉన్నతస్థాయిలో పదిలపరచవలెను. శ్రీ సత్యసాయి అనే నామం కలిగిన సంస్థలో ఏ ఇతర సంస్థ పేరు ఉండరాదు.

4. కొన్ని సందర్భాలలో ఇతర సంస్థలు మనతో కలిసి వస్తువులు, పరికరాలు, ఆహారము, ఇతరములు పంచుటకు ఉపక్రమించవచ్చును/ప్రతిపాదించవచ్చును. అటువంటి ప్రతిపాదన సున్నితంగా తిరస్కరించాలి.

5. కొన్ని సమయాలలో యితర సామాజిక, మతపరమైన ఆధ్యాత్మిక సంఘాలు మన సంస్థ యొక్క సహాయసహకారములు, సేవలు అర్థించవచ్చును. అటువంటప్పుడు ఈ క్రింది విషయములు గుర్తుంచుకొనవలెను

అ) మన సంస్థ ఆశయములకు భంగం కలుగకుండా సేవలు చేయుట.

ఆ) మన స్వాతంత్ర్యమును నిలువరించుకొనవలెను.

ఇ) ఆర్థిక లావాదేవీలలో తల దూర్చకూడదు.

ఈ) వారి వద్దనుండి ధన సహాయం కోరకూడదు.

రాష్ట్ర ట్రస్ట్ యొక్క పాత్ర:

1. శ్రీ సత్యసాయి నామంతో ఉన్న ప్రతి రాష్ట్ర ట్రస్ట్ స్వామి నిర్దేశించిన ఆదేశాలు తు.చ తప్పక పాటించవలెను. ధన సేకరణ నిషేదము. స్వచ్ఛందంగా, షరతులు లేని విరాళములు మాత్రమే అంగీకరించాలి. రాష్ట్ర శ్రీ సత్యసాయి ట్రస్ట్ వారు ధన సహాయం/ఇతర సహాయం కోసం వినతి పత్రములు ఉపయోగించరాదు.
2. ఈ నోట్ నందు సూచించిన విధంగా రాష్ట్ర ట్రస్ట్‌లు కూడా ప్రభుత్వ సంబంధాల విషయంలో ఇతర సంస్థలతో సంబంధ విషయములలో అన్ని నియమ నిబంధనలు తప్పక పాటించవలెను.
3. న్యాయపరంగా చూస్తే రాష్ట్ర ట్రస్టులు వాస్తవంగా స్వతంత్ర సంస్థలే. కానీ నిశితంగా పరిశీలించిన అవి స్వతంత్ర ట్రస్టులు కాక, రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థలతో అవినాభావ సంబంధం కలిగియున్నాయి. సంస్థ సభ్యులు ధనం సంబంధ విషయంలో నేరుగా పాల్గొనకుండా, వాటి లావాదేవీలకు దూరంగా ఉండుటకు గాను తద్వారా వారి దృష్టి సాధనపైన మాత్రమే ఉంచుటకు గాను ట్రస్ట్ ఏర్పాటు చేయుట జరిగినది. అందువలన రాష్ట్ర అధ్యక్షుల సలహా సంప్రదింపులతో, రాష్ట్ర శ్రీ సత్యసాయి సంస్థలు చేపట్టు కార్యక్రమాలకు తగు సహాయ సహకారములు మద్దతు ట్రస్ట్ చేకూర్చవలెను.
4. అదియును గాక రాష్ట్ర ట్రస్ట్ తన హోదాలో స్వంతంగా వ్యవహరించకూడదు. రాష్ట్ర ట్రస్ట్ సంస్థ చేపట్టు కార్యక్రమాలకు మద్దతు చేకూర్చుటలో తన పాత్ర వహించాలి. కాని స్వతంత్రంగా ప్రాజెక్టులు రూపకల్పన చేసి నిర్వహించరాదు. సాయి సంస్థకు సమాంతరంగా వ్యవహరించరాదు. న్యాయపరంగా పరిశీలిస్తే రాష్ట్ర ట్రస్టులు సర్వ స్వతంత్ర సంస్థలే అయినప్పటికీ, ట్రస్టుకు రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థలకు ఉన్న అనుబంధం విడదీయలేనిది.

అనగా ట్రస్ట్ సభ్యులు ప్రధమంగా సేవా పథంలో ఆధ్యాత్మిక జిజ్ఞాస కలిగిన సేవాదళ్ అని చెప్పవచ్చు. ఈ నేపధ్యంలోనే వారు ట్రస్టీలుగా బాధ్యత నిర్వహించేవారిగా ఎంపిక చేయబడిరి. కావున వారు సాయి సంస్థ బ్యానరు క్రింద పనిచేయాలి.

5. ప్రాజెక్టు నిర్వహణకు కానీ ఏ ఇతర కార్యక్రమాలకు గానీ సంస్థకు యూనిట్లకు (సమితులకు) చేకూరే నిధులు, విరాళములు రాష్ట్ర ట్రస్ట్ యొక్క బ్యాంక్ అకౌంట్లలో జమచేయవలెను.

రాష్ట్ర ట్రస్ట్:

అ) నిధుల సంరక్షకులుగా వ్యవహరించును.

ఆ) రాష్ట్ర అధ్యక్షుల సలహా సంప్రదింపులతో సంస్థ నిర్వహించు కార్యక్రమాలకు ఈ నిధులు ఉపయోగించవలెను.

6. స్వచ్ఛందంగా వచ్చు విరాళములు మాత్రమే ట్రస్ట్ స్వీకరించవలెను.

7. రాష్ట్ర ట్రస్ట్ సభ్యులు ఆయా రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి వ్యవహరించవలెను.

8. దాతల విరాళములతో పూర్తి చేసిన ప్రాజెక్టులు ఏ రూపంలోగాని, అవి స్థిరాస్థులు కానీ, చరాస్థులు కానీ ఎట్టిపరిస్థులలో ఆ ప్రాజెక్టులకు ఆ దాతల పేర్లు గానీ, వారి పేరున శిలాఫలకములు గానీ పెట్టరాదు. ఆవిధంగా గుర్తింపు ఆశించిన, నిర్దేషించిన దాతలకు సంస్థ దూరంగా ఉండాలి. అటువంటివారి వద్దనుండి ఎలాంటి సహాయం స్వీకరించరాదు. ఇది ఆధ్యాత్మిక పథమునకు విరుద్దము. స్వామియే అవసరమగు నిధులు సమకూర్చుననెడి విశ్వాసముతో ముందుకు సాగవలెను.

9. చివరగా రాష్ట్ర ట్రస్ట్ అనే సంస్థ శ్రీ సత్యసాయి అనే పవిత్ర నామంతో వెలసినది. పవిత్రంగా ఆ నామాన్ని నిలబెట్టుట ట్రస్ట్ సభ్యుల యొక్క ప్రధమ కర్తవ్యము. చిత్తశుద్దితో అన్నివేళల నిజాయితీగా వ్యవహరిస్తూ స్వామియొక్క పేరు ప్రతిష్టలను కాపాడవలయును.

సేవ చేయాలంటే యితరుల సహాయాలు అర్థించకూడదు. మీరు నేరుగా స్వామిని అడగండి. నేను ఇస్తాను. మీరు నయాపైసా కూడా చందాలు వసూలు చేయరాదు. కొంతమంది విరాళంగా 100 రూపాయలు చందా ఇచ్చి 1000 రూపాయలు విలువచేసే గొప్పలు చెప్పకుంటారు. కొండ వంటి స్వామి అండగా ఉండగా ఎందుకు మీకు ఈ అవస్థలు. ఎవరినీ ఆశ్రయించకండి. స్వామిని మాత్రమే ఆశ్రయించండి. స్వామిపేరుతో డబ్బు అడిగేవారిని దగ్గరికి కూడా రానివ్వకండి. వారికి ఒక నమస్కారం చేసి పంపండి.

-అంతర్జాతీయ సేవా సమావేశం

22-7-2002

ప్రశాంతి నిలయం

ఈ దిగువ ప్రార్ధనతో స్వామి యొక్క పాదపద్మముల చెంత మనమంతా మోకరిల్లెదము.

స్వామీ! మీరు నిర్దేశించిన 3 అర్హతలకు భంగం కలిగే తప్పొప్పులు నేను చేయకుండా, మన్నించి నన్ను కాపాడు. నా స్వీయ సంస్కరణ కొరకు సంస్థ చేపట్టు కార్యక్రమాలలో పాల్గొనుటకు అవసరమగు నైపుణ్యతను, వివేకమును, ఉత్సాహమును ప్రసాదించి నన్ను దీవించి సరైన మార్గంలో పయనించుటకు దారి చూపి తమ అనుగ్రహ ఆశీస్సులు నాపై కురిపించు స్వామీ. ఎటువంటి ఉద్రేకములకు లోనుకాకుండా తప్పటడుగు వేయకుండా నన్ను రక్షించు.

జై సాయిరాం

సెప్టెంబరు 14, 2020న జారీచేయడమైనది.

నిమిష్ పాండ్యా,

అఖిల భారత అధ్యక్షులు,

శ్రీ సత్యసాయి సేవాసంస్థలు, భారతదేశం.

శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో సభ్యుడగుటకు 3 అర్హతలు:

1. మోక్షాపేక్ష కలిగి ఉండాలి. (ఆధ్యాత్మిక ఉన్నతిపై అత్యంత ఆసక్తి కలిగి ఉండాలి.)
2. శ్రీ సత్యసాయి బాబావారి రూప, నామములపై అచంచల విశ్వాసం కలిగి ఉండి, స్వామి బోధలను పాటిస్తూ జీవనం గడపాలి.
3. సంఘములో మంచి వారని గుర్తింపు ఉండాలి.

- శ్రీవారి దివ్య సందేశం

ప్రథమ అఖిల భారత సమ్మేళనం-1967